క్లుప్తంగా

బిషప్ జయరావును కలిసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి


ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావును కలిసిన ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ఆర్‌సీఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావును సోమవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆయన కార్యాలయంలో కలిశారు. పుష్పగుచ్ఛం, కేక్ అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిషప్ సెక్రటరీ ఫాదర్ స్టీవెన్, ఏలూరు పీఠం ప్రాక్యూరేటర్ ఫాదర్‌రాజు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నాయకులు జానంపేట బాబు, బొద్దు సతీష్, కాలి ఇస్రాయేలు ఉన్నారు.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

గణపవరం: క్రీస్తుబోధనలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తే సమాజం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. సోమవారం రాత్రి బువ్వనపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు సందేశాన్ని వినిపించారు. వాసుబాబు కేకు కోసి క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రీస్తు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న విశ్వాసుల జీవితాల్లో క్రిస్మస్ కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. క్రీస్తు మార్గంలో అందరూ నడిస్తే ప్రపంచంలో హింస అనేదే కనిపించదన్నారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సంకుసత్యకుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, చర్చి ఫాదర్, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే వాసుబాబు కార్యక్రమాలు

గణపవరం: ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈనెల 26వ తేదీ మంగళవారం గణపవరంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. గణపవరం బాలికల ఉన్నత పాఠశాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజి వరకూ నిర్వహించే ప్రదర్శన ర్యాలీలో ఆయన పాల్గొంటారు. డిగ్రీ కాలేజి ఆవరణ ఆవరణలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభిస్తారు. ఉదయం 10.30 గంటలకు నారాయణపురం అరవింద శతజయంతి కళాశాలలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆటల పోటీలను ప్రారంభిస్తారు.

మూడు తాటాకిళ్లు దగ్ధం

ఉంగుటూరు: ఉంగుటూరు దళిత పేటలో మూడు ఇళ్లు, గడ్డివాము దగ్ధమైంది. సోమవారం వేకువ జామున ఈ ప్రమాదం జరిగింది. వెంకటలక్ష్మి, కారిమి సుబ్బమ్మ, బళ్లమూడి శశిరేఖకు చెందిన పూరిళ్లు, బళ్లమూడి శ్రీనుకు చెందిన గడ్డివాము దగ్ధమయ్యాయి. తాడేపల్లిగూడెం ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. రూ.1.5 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు.

వరాహావతారంలో జనార్దన స్వామి


వరాహావతారంలో జనార్దన స్వామి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక అగ్రహారంలోని శ్రీ భూ, నీళా సమేత శ్రీ జనార్దన స్వామి దేవస్థానంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి విశేష పూజలు చేశారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. స్వామివారు వరాహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చకులు వంగల పవన్ కుమార్ విశేష పూజలు నిర్వహించగా, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఇద్దరు భక్తులు వేరువేరుగా సోమవారం రూ. 2,01,116 విరాళంగా అందజేశారు. అందులో భాగంగా ఏలూరుకు చెందిన పి.రామ శ్యామల వెంకట శివన్నారాయణ రూ.1,01,116 ఆలయ కార్యాలయంలో జమచేయగా, దాతకు దేవస్థానం సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు. అలాగే విజయవాడకు చెందిన మరో భక్తుడు అప్పరాజు వేంకటశేషు కామేష్ రూ.లక్ష ఆలయ కార్యాలయంలో జమచేయగా, ఆయనకు దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.


ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుక

- విద్యుత్ కాంతులతో ముస్తాబైన చర్చిలు
- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

పెదవేగి : మానవుడిని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చడానికి ప్రభువైన క్రీస్తు ఈ లోకంలో జన్మించారని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. గ్రామ, గ్రామాన క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి సోమవారం క్రైస్తవ దేవాలయాలకు విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల ఫాదర్లు, పాస్టర్లు క్రీస్తు జనన సారాంశాన్ని భక్తులకు తెలియజేశారు. భోగాపురం, విజయరాయి, రాట్నాలకుంట, కొండలరావుపాలెం, నడిపల్లి, వేగివాడ, కవ్వగుంట గ్రామాల్లో ప్రత్యేక దివ్యబలి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భోగాపురంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పాల్గొని, క్రైస్తవ విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక నాయకులు ఆయనను సత్కరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేగివాడలోని చర్చిలో ఫాదర్ పాస్క్వలీ క్రీస్తు సందేశాన్ని వివరించారు.

ప్రేమ, శాంతి, సమాధానాలతో విశ్వాసులు మెలగాలి

భీమడోలు: క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. చర్చిలను, నక్షత్రాలను ఏర్పాటు చేసి వివిధ రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి సుందరంగా ముస్తాబు చేసారు. మండలంలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, సూరప్పగూడెం, కోడూరుపాడు, పోలసానిపల్లి, కొల్లేరు గ్రామాల్లోని ఆర్‌సీఎం, సీఎస్ఐ, రక్షణసైన్యం, పెంతోకోస్తు వంటి వివిధ క్రైస్తవాలయాల్లో ఆదివారం రాత్రి జాగారణ ప్రార్థనలు, సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేసారు. విశ్వాసులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మేరీ క్రిస్మస్, హ్యాపీ క్రిస్మస్ అంటూ ఆనందోత్సాహాలతో కేకులు కట్ చేసారు. భీమడోలు ఆరోగ్యమాతా దేవాలయంలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. విచారణ కర్త ఫాదర్లు షింటో, ఏబిన్ దివ్య పూజాబలిని సమర్పించి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమాల్లో సహాయక గురువు ఫాదర్ నెల్సన్, బీడీఎస్ డైరెక్టర్ ఫాదర్ ఆంటో, కన్యస్త్రీలు, డీపాల్ విన్సెంట్ సొసైటీ సభ్యులు, పెద్దలు, జీసస్ యూత్, మరియదళ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.


పెదవేగి : వేగివాడ ఆర్‌సీఎం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏసుక్రీస్తు ప్రతిమ


భీమడోలు : చర్చి వద్ద విద్యుద్దీపాలతో ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని తెలిపే నమూనా


భీమడోలు: ఆర్‌సీఎం చర్చిలో దివ్యపూజా బలిని సమర్పిస్తున్న విచారణ కర్త షింటో


దెందులూరు: చర్చిలకు కేకలు అందజేస్తున్న పోకల రాంబాబు, కొలుసు గణపతిరావు

క్రిస్మస్ శుభాలు తెలుపుతూ ర్యాలీ

భీమడోలు: లోక రక్షకుడైన ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం రాష్ట్ర ప్రసంగికులు పాస్టర్ పాకలపాటి జాన్‌వెస్లీ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాస్టర్ పాకలపాటి యోహాన్ ఆధ్వర్యంలో సోమవారం విశ్వాసులు గుండుగొలను, కొమిరేపల్లి, సీతంపేట, సూరప్పగూడెం, ఆగడాలలంకలో మోటార్ బైక్‌ల ర్యాలీ నిర్వహించారు. గుండుగొలను సర్పంచ్ కూర్మా లక్ష్మీరాజ్‌కుమార్, ఆగడాల లంకలో భీమడోలు ఎంపీపీ కనుమాల రామయ్య, సూరప్పగూడెంలో ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ జూనియర్ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసారు.

గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు

దెందులూరు: గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దెందులూరు సాల్వేషన్ ఆర్మీ చర్చిలో కోర్ ఆఫీసర్ రమణయ్య, ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ అమ్మన్‌రాజా, కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో మేజర్ సుబ్బారావు, దెందులూరు మన్నా చర్చిలో పాస్టర్ బెంజిమన్, సోమవరప్పాడు సెయింట్ జాన్స్ విద్యా సంస్థల్లో వికార్ జనరల్ ఫాదర్ బాల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, నాయకులు కొండేటి గంగాధరబాబు, తోట పద్మారావు, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు, మోర్ల సుబ్బారావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచన మేరకు వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి క్రైస్తవ సోదరులకు, చర్చిలకు కేకలు అందజేశారు. కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, దెందులూరు వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సర్పంచ్ ఇంటేటి మధు లతా గంగాధర్, నాయకులు గొల్లా వీరాస్వామి, గొల్లా కిరణ్, గొర్రిపర్తి రంగారావు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము కేక్‌ను కట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కేకుల పంపిణీ

పెదపాడు: క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు చర్చిలకు, క్రైస్తవ సోదరులకు కేకులు పంపిణీ చేసినట్టు పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ తెలిపారు. మండలంలోని పెదపాడు పరిసర ప్రాంతాల్లో 125 చర్చిల్లో రెండు కేజీల చొప్పున కేకును రాజశేఖర్ అందించారు. అనంతరం ఫాదర్లకు, విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రెళ్ల రమణ, తోట ప్రసాద్ పాల్గొన్నారు. విశ్వాసులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసారు.


భీమడోలు: గుండుగొలనులో క్రీస్తు సందేశాన్ని వివరిస్తున్న పాస్టర్ జాన్‌వెస్లీ


దెందులూరు: కొవ్వలి సాల్వేషన్ ఆర్మీ చర్చిలో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ కాటిసుధాకర్, సుబ్బారావు


పెదపాడు: కేకు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న అక్కినేని రాజశేఖర్

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి


మద్దుల రాజా

భీమడోలు: వైఎస్సార్ సీపీ మండల యూత్ విభాగం మండల అధ్యక్షుడిగా మద్దుల రాజా నియమితులయ్యారు. తనపై నమ్మకంఉంచి మండల యూత్ అధ్యక్షుడిగా నియమించిన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వాసుబాబును రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని, మండల క్యాడర్‌తో సమన్వయంతో పని చేసి పార్టీ విజయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సోమవారం రాజా తెలిపారు. భీమడోలుకు చెందిన మద్దుల రాజా ప్రస్తుతం మండల సచివాలయాల కన్వీనర్‌గా పని చేస్తున్నారు. గతంలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా, 2019 ఎన్నికల సమయంలో మండల బూత్ మేనేజర్‌గా పని చేసారు. మండలంలోని గ్రామాల్లో యువజన విభాగం అధ్యక్షులను నియమిస్తామని ఆయన తెలిపారు.

పెదపాడు ఎంపీడీవోగా సబ్బితి నియామకం

పెదపాడు: పెదపాడు ఎంపీడీవోగా సబ్బితి నర్సింహమూర్తిని నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసారు. పెదపాడు మండలంలోని విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న సబ్బితి నర్సింహామూర్తికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా పంచాయతీ విస్తరణాధికారి సాధనాల సూర్యకుమార్ విధులు నిర్వర్తించారు. ఆయన నుంచి నర్సింహమూర్తి సోమవారం ఉదయం బాధ్యతలు తీసుకోనున్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

పెదవేగి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీల నిరసనలు కొనసాగుతున్నాయి. సోమవారం పెదవేగిలో అంగన్‌వాడీలు కార్యకర్తలు రోడ్లపైనే ప్రార్థనలు నిర్వహించారు. పి ప్రసాద్, టి కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరానికి వి బేబీ రాణి, కె నిర్మల నాయకత్వం వహించారు.

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం అందజేత

దెందులూరు: చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా మసీదుపాడులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మోత్రపు జేమ్స్ రాజుకు సోమవారం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధితుడికి చికిత్స నిమిత్తం తమ వంతుసాయం అందించామని చేయూత సంస్థ సభ్యులు తెలిపారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగా కృషి

పెదవేగి : గ్రామాల్లో పర్యటించి ప్రజల అవసరాలు తెలుసుకుని వాటిని పరిష్కరించి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడం తనకెంతో ఆనందాన్ని కలుగజేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం పెదవేగి మండలం జగన్నాథపురంలో రూ.43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కల్లెపల్లివారిగూడెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన, జగన్నాథపురం సచివాలయ పరిధిలో రూ.5 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, పెదవేగి సొసైటీ చైర్‌పర్సన్ పెనుమాక వెంకట సుబ్బారావు, విజయరాయి సొసైటీ చైర్మన్ పాలడుగు పెదబాబు, సర్పంచ్ మాత్రపు కోటేశ్వరరావు, ఎంపీటీసీ రాచప్రోలు చంద్రరావు, స్థానిక నాయకులు మానుకొండ చంద్రరావు, కొలికిపాముల రాంబాబు, ఆడమిల్లి ఏసుపాదం, సొంగ సత్యం పాల్గొన్నారు.


జగన్నాథపురంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొఠారు, ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు

నేడు చాటపర్రులో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ఏలూరు రూరల్: ఏలూరు రూరల్ మండలం చాటపర్రు జెడ్పీ పాఠశాల ఆవరణలో మంగళవారం 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీఓ బి.ప్రణవి తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షుడు పెన్మెత్స శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ జట్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటాయని పేర్కొన్నారు. మండలంలో 14 సచివాలయాలకు చెందిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బాడ్మింటన్ జట్లకు ఆయా ప్రాంతాల్లోనే ఆట స్థలాల వద్ద పోటీలు చేపడతామన్నారు. ఇప్పటికే ఆట స్థలాలు సిద్ధం చేసి, స్థానిక సచివాలయాలకు క్రీడా పరికరాలు అందజేశామన్నారు. సచివాలయం, వలంటీర్ల యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న జట్లు, క్రీడాకారులు హాజరు కావాలని సూచించారు.

ఉత్తమ సమాజమే మానవతా లక్ష్యం

భీమడోలు: ఉత్తమ సమాజ స్థాపనే మానవత లక్ష్యమని పలువురు వక్తలు అన్నారు. భీమడోలులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన భవన గృహ ప్రవేశం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పంచకర్ల సత్యనారాయణ చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నూతన భవనంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.దాతలు గుల్ల అప్పలస్వామి, అచ్చాయమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె ఆదిలక్ష్మి, మనవడు కృష్ణ చైతన్యల ఆర్థిక సాయంతో బహూకరించిన ఫ్రీజర్ బాక్స్‌ను జిల్లా శాంతి రథాల కమిటీ చైర్మన్ అప్పక రాంబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి దాతలు అందించిన దాతృత్వం మరవలేనిదన్నారు. భీమడోలులో తీవ్రంగా గాయపడి ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న భవన కార్మికుడు యాదగిరి శ్రీనివాస్‌కు మానవత సంస్థ రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించింది. జిల్లా కోఆర్డినేటర్ రామిశెట్టి గంగాధరరావు, మండల చైర్మన్ గుల్ల సూకరాజు, కోశాధికారి గుల్ల అప్పారావు, తుమ్మల ఉమామహేశ్వరరావు, పి.సత్యనారాయణ, పచ్చా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


భీమడోలులో దాతలు బహూకరించిన ఫ్రీజర్ బాక్స్‌ను ప్రారంభించిన అప్పక రాంబాబు

వైభవంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ

దెందులూరు: గంగన్నగూడెంలో సోమవారం అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి నవగ్రహ సతీసమేత విగ్రహ ప్రతిష్ఠ పూజలు వైభవంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున నుంచి కాశీవిశ్వేశ్వర ఆలయంలో నవగ్రహ సతీమేత నాగమానసా దేవి, నాగబంధం, కాలభైరవ విగ్రహాలను వేదపండితు మంత్రోచ్ఛరణ మధ్య సంప్రదాయబద్ధంగా ప్రతిష్ఠించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పలపాటి మాణిక్యాలరావు, వైస్ చైర్మన్ మొటపర్తి గాంధీ, సెక్రటరీ శాఖమూడి సీతారామాంజనేయులు, సర్పంచ్ ఉప్పలపాటి లక్ష్మణరావు, కోశాధికారి కూచిపూడి వెంకట కిషోర్ ఆధ్వర్యంలో వైభవంగా పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వేర్వేరుగా పాల్గొన్నారు. కమిటీ చైర్మన్ ఉప్పలపాటి మాణిక్యాలరావు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని స్వాగతం పలికారు. గంగన్నగూడెం సొసైటీ చైర్మన్ బోయపాటి గాంధీ, బోయపాటి గణేష్, నాదెండ్ల నారాయణ ప్రసాద్, గన్నమనేని రాజా, భక్తులు పాల్గొన్నారు.


గంగన్నగూడెంలో అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

రాష్ట్రస్థాయి వక్తృత్వ పోటీల్లో సుమాంజలి ప్రతిభ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యాన జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో నగరంలోని శ్రీ శర్వాణి పాఠశాల విద్యార్థిని బి.సుమాంజలి ప్రథమ స్థానం సాధించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 24వ తేదీన ×ఈ – కామర్స్, డిజిటల్ వర్తకం, వినియోగదారుల రక్షణ× అనే అంశంపై ఇంగ్లీష్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో సుమాంజలి ప్రథమ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ సత్య శారద తెలిపారు. విద్యార్థినికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, మల్లాది విష్ణు, విజయ సునీత తదితరులు రూ.3,500 నగదు బహుమతి, జ్ఞాపిక, సర్టిఫికెట్ అందజేశారని చెప్పారు.

'ఆడుదాం ఆంధ్ర' పోటీలకు ఏర్పాట్లు పూర్తి

పెదపాడు: మండలంలో ఆడుదాం ఆంధ్ర గ్రామ పంచాయతీ స్థాయిలో క్రీడ పోటీలను ఈనెల 26 నుంచి 9వ తేదీ వరకు మండల స్థాయిలో 10 నుంచి 23వ తేదీ వరకు నిర్వహిస్తామని పెదపాడు ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి తెలిపారు. పెదపాడు మండలంలోని పెదపాడు, వట్లూరు, అప్పనవీడు, సత్యవోలు, పాతముప్పర్రు, వీరమ్మకుంట, కలపర్రు, వసంతవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోను, కొత్తూరు, గుడిపాడు గ్రామాల్లో కమ్యూనిటీ హాలు వద్ద, 5 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఖోఖో, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, విభాగాల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మండల స్థాయిలో క్రీడా పోటీలు బ్యాడ్మింటన్ 26 నుంచి 27వ తేదీ వరకు, కబడ్డీ 28న, ఖోఖో 29న, వాలీబాల్ 30న, క్రికెట్ పోటీలు జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహిస్తామని ఎంపీడీవో సబ్బితి నర్సింహమూర్తి తెలిపారు.

నేడు 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

దెందులూరు: స్థానిక గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభిస్తారని ఎంపీడీఓ భీమరాజు, హెచ్ఎం రామశర్మ తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండలాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఆడుదాం ఆంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీఓ భీమరాజు కోరారు.

ఆడుదాం ఆంధ్రకు 880 జట్లు ఎంపిక

గణపవరం: గణపవరం మండలంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి 4,200 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఎంపీడీవో జ్యోతిర్మయి తెలిపారు. వీరితో 880 జట్లు ఏర్పాటు చేశామన్నారు. వీరికి ఈనెల 26వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జెడ్పీ హైస్కూల్లో సచివాలయం పరిధిలో నమోదు చేసుకున్న జట్ల మధ్య పోటీలు నిర్వహిస్తామన్నారు. సచివాలయ స్థాయిలో పురుష, స్త్రీ జట్లకు వేర్వేరుగా ఐదురకాల విభాగాల్లో క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తామన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

ఏలూరు (టూటౌన్): మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అశోక్ నగర్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్నేని కృష్ణప్రసాద్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ విక్రమ్ కిషోర్, నడపన దాన భాస్కరరావు, కన్వీనర్ గాది రాంబాబు, నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఒకటో డివిజన్ బావిశెట్టివారి పేటలో మండల ప్రధాన కార్యదర్శి పల్లంట్ల జ్యోతి కుమార్ ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన బీజేపీ జెండా స్థూపాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రక్కి మహి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముకేష్ తదితరులు పాల్గొన్నారు.


వాజ్‌పేయికి నివాళులర్పిస్తున్న నాయకులు

వాకర్స్ ఇంటర్నేషనల్ కోశాధికారిగా అక్బర్



వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ పాలకవర్గంలో చోటు సాధించిన సభ్యులు

ఏలూరు రూరల్: వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ కోశాధికారిగా ఎస్ఎం అక్బర్ ఎన్నికయ్యారు. శనివారం విశాఖపట్టణంలో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సభ్యులు అక్బర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 1,500 క్లబ్‌లు, 2 లక్షల మంది సభ్యులు గల వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ కార్యక్రమాల్లో అక్బర్ కొంతకాలంగా చురుగ్గా పాల్గొంటున్నారు. ఇదే క్రమంలో ఏలూరుకు చెందిన వి.మురళీమోహన్ అధ్యక్షునిగా, ఎం.ప్రదీప్ కార్యదర్శిగా ఎన్నికై సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

పేద పిల్లలకు దుస్తుల పంపిణీ

ఏలూరు రూరల్: క్రిస్మస్ పర్వదినాన్ని నిరుపేదలు సైతం సంతోషంగా జరుపుకోవాలని రివల్ చారిటబుల్ ట్రస్ట్ కాటూరి సుధాకర్ ఆకాంక్షించారు. మంగళవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ట్రస్ట్ ఆధ్వర్యాన స్థానిక యానాదుల కాలనీలో నిరుపేద పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యాన కొంతకాలంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దానిలో భాగంగా నిరుపేద పిల్లలు విద్యవంతులు కావాలని పుస్తకాలు, బ్యాగ్‌లు అందిస్తున్నామన్నారు. పండుగ వేళల్లో పౌష్టికాహారం, దుస్తులు ఇస్తున్నామన్నారు. ఇదే క్రమంలో మహిళలకు సైతం నిత్యావసర సరుకులు అందిస్తున్నామని గుర్తు చేశారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఇద్దరు భక్తులు సోమవారం రూ. 2,01,116 విరాళంగా అందజేశారు. ఏలూరుకు చెందిన పి.రామ శ్యామల వెంకట శివన్నారాయణ రూ.1,01,116 ఆలయ కార్యాలయంలో జమచేయగా, దాతకు దేవస్థానం సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు. విజయవాడకు చెందిన మరో భక్తుడు అప్పరాజు వేంకట శేషు కామేష్ రూ.లక్ష అందజేయడంతో ఆయనకు దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.